మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

www.ntnews.com
/ntdailyonline

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 6.10.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16+16/12 Pages: 16 +16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 102 ‖ వెల (Price) రూ.6.50

శుక్రవారం, సూర్యోదయం: 6-07, సూర్యాస్తమయం: 6-01. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం కృష్ణ పక్షం తిథి: సప్తమి ఉదయం 6-35 వరకు, తదుపరి అష్టమి. నక్షత్రం: ఆరుద్ర రాత్రి 9-31 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 10-35 నుంచి పగలు 12-04 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-30 నుంచి ఉదయం 9-17 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-27 నుంచి పగలు 1-15 వరకు. అమృతకాలం: ఉదయం 10-45 నుంచి పగలు 12-28 వరకు.





కూకట్‌పల్లిలో గురువారం సాయంత్రం జరిగిన ప్రగతినివేదన సభకు భారీగా తరలి వచ్చిన జనం

సభలో ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.

## కూకట్‌పల్లిలో దద్దరిల్లిన ప్రగతి నివేదన

- హైదరాబాద్ నగరంపై ఈగ వాలనీయొద్దు
- అప్రమత్తంగా లేకుంటే అందరం నష్టపోతాం
- ఏ చిన్న సమస్య లేకుండా పదేండ్లుగా పాలన
- రజినీకాంత్ లాంటి ప్రముఖులూ కీర్తిస్తున్నారు
- కూకట్‌పల్లి బహిరంగ సభలో మంత్రి కేటీఆర్

ప్రధాని మోదీ రూపాయి విలువను పాతాళంలోకి తీసుకెళ్లి ప్రజలను ఆగం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిందేమీ లేదు. గుండు సున్నానే. మనం కూడా ఆ పార్టీకి ఎన్నికల్లో గుండు సున్నా ఇద్దాం. - మంత్రి కేటీఆర్

› 2

# సీఎం బ్రేక్‌ఫాస్ట్ నేటి నుంచే



దేశంలో తొలిసారి హైస్కూల్ విద్యార్థులకూ..



**మెనూ ఇదీ..**

- **సోమవారం:** ఇడ్లీ సాంబార్/ గోధుమ రవ్వ ఉప్మా, చట్నీ
- **మంగళవారం:** పూరి, ఆలు కుర్మా/ టమాటా బాత్, చట్నీ
- **బుధవారం:** ఉప్మా, సాంబార్/ కిచిడీ, చట్నీ
- **గురువారం:** మిల్లెట్ ఇడ్లీ, సాంబార్ / పొంగల్, సాంబార్
- **శుక్రవారం:** ఉగ్గాని/ పోహా/మిల్లెట్ ఇడ్లీ, చట్నీ/ కిచిడీ, చట్నీ
- **శనివారం:** పొంగల్, సాంబార్/వెజ్ పలావ్, రైతా/ఆలు కుర్మా

- 1-10 తరగతుల విద్యార్థులకు ప్రతిరోజు అల్పాహారం
- రాష్ట్రవ్యాప్తంగా 27,147 ప్రభుత్వ స్కూళ్లలో ప్రారంభం
- రాష్ట్రంలోని 23 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం
- నేడు రావిర్యాల జడ్పీహెచ్ఎస్‌లో మంత్రులు సబిత, హరీశ్‌రావు చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభం

చక్కని చదువు కోసం ఉదయాన్నే విద్యార్థుల కడుపు నింపాలన్న గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొస్తున్న 'సీఎం బ్రేక్ ఫాస్ట్' పథకం శుక్రవారం నుంచి అమల్లోకి రానున్నది. రంగారెడ్డి జిల్లాలోని రావిర్యాల స్కూల్లో మంత్రులు సబిత, హరీశ్ దీనిని ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని 27,147 ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్‌ను అందించనున్నారు. దేశంలో తొలిసారిగా హైస్కూల్ విద్యార్థులకూ దీన్ని అమలు చేయనున్నారు.

› 5



నందికంటి శ్రీధర్ | వెంకటేశ్‌గుప్తా | ముత్తిరెడ్డి | రాజయ్య

## ఎంబీసీ చైర్మన్‌గా నందికంటి శ్రీధర్

- 4 కార్పొరేషన్లకు చైర్మన్లు, వైస్‌చైర్మన్ల నియామకం
- టీఎస్ఆర్టీసీ చైర్మన్‌గా ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి
- రైతుబంధు సమితికి తాటికొండ రాజయ్య
- మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌గా వెంకటేశ్ గుప్తా

› 5

## మద్యం కేసులో ఆధారాలేవి?

**సిసోడియా లంచంపై రుజువులెక్కడ?: సుప్రీం**



- మనీశ్‌పై మనీలాండరింగ్ కేసు ఎలా పెట్టారు?
- అప్రూవర్ వాంగ్మూలం ఒక అనుమానం మాత్రమే!
- ఒక ముద్దాయి స్టేట్‌మెంట్‌తోనే కేసు నడుపుతారా?
- ఇంతవరకు ఎవిడెన్స్ చైన్ ఎందుకు సిద్ధం చెయ్యలే?
- ఈ కేసు కోర్టులో 2 నిమిషాలు కూడా నిలువదు
- ఈడీ తీరుపై సుప్రీం ధర్మాసనం తీవ్ర అసహనం
- కోర్టు సూటి ప్రశ్నలతో దర్యాప్తు సంస్థ ఉక్కిరిబిక్కిరి

› IV

# వృద్ధులకు ఇంటినుంచే ఓటు

- 80 ఏండ్లు పైబడినవారికి ఈసీ అవకాశం
- 40 శాతానికి మించి వైకల్యం ఉన్నవారికి కూడా
- రాష్ట్రంలో ఈసారి కొత్త ఓటర్లు 8.11 లక్షలు
- గత రెండేండ్లలో 22 లక్షల ఓట్ల తొలగింపు
- అసెంబ్లీ ఎన్నికలకు 35,356 పోలింగ్ కేంద్రాలు
- ఒక్కో పోలింగ్ కేంద్రానికి సగటున 897 ఓటర్లు

› 5



హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్

- ఆన్‌లైన్ ప్రలోభాలపై ఆర్బీఐ ప్రత్యేక నిఘా
- అక్రమాలపై సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు
- 148 అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు
- సీఈసీ రాజీవ్‌కుమార్ వెల్లడి

› 5



**కనుచూపు మేర.. పుడమికి పచ్చనిచీర**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం గంటూర్‌పల్లిలో పచ్చని పంట పొలాల దృశ్యమిది. ప్రాజెక్టులతో పెరిగిన సాగునీటి లభ్యతకు తోడు విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో తెలంగాణలో ప్రతి పల్లె ఇలా పచ్చని పంటలతో దర్శనమిస్తున్నది.



## స్టాఫ్ నర్సులు ఇక 'ఆఫీసర్లు'


- హోదా మార్చుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- అభినందలు తెలిపిన హరీశ్

› 3

## ఒక్కో కార్మికుడికి 1.53 లక్షలు


- 16న సింగరేణి దసరా బోనస్
- లాభాల వాటాగా 711 కోట్లు

› 3




# 399 జెన్‌కో పోస్టులకు నోటిఫికేషన్

**అసిస్టెంట్ ఇంజినీర్, కెమిస్ట్ పోస్టుల భర్తీ.. రేపటి నుంచి దరఖాస్తుల ప్రక్రియ**



| విభాగం | పోస్టుల సంఖ్య | | |
|---|---|---|---|
| అసిస్టెంట్ ఇంజినీర్ | లిమిటెడ్ | జనరల్ | మొత్తం |
| ఎలక్ట్రికల్ | 42 | 145 | 187 |
| మెకానికల్ | 3 | 74 | 77 |
| ఎలక్ట్రానిక్స్ | 0 | 25 | 25 |
| సివిల్ | 49 | 1 | 50 |
| మొత్తం | 94 | 245 | 339 |
| కెమిస్ట్ | 3 | 57 | 60 |

హైదరాబాద్, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ): జెన్‌కోలో 399 పోస్టుల భర్తీకి గురువారం నోటిఫికేషన్లు విడుదలయ్యాయి. ఇందులో 339 అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టులు కాగా, మరో 60 కెమిస్ట్ పోస్టులు ఉన్నాయి. లిమిటెడ్ రిక్రూట్‌మెంట్, జనరల్ రిక్రూట్‌మెంట్ పద్ధతిలో పోస్టులను భర్తీ చేస్తారు. రెండు విభాగాలకు ఈ నెల 7 నుంచి 29 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తారు. డిసెంబర్ 3న పరీక్ష నిర్వహిస్తారు. అసిస్టెంట్ ఇంజినీర్లలో ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, సివిల్ విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు డిగ్రీ (బీటెక్) లేదా తత్సమాన అర్హత కలిగిన వారిని అర్హులుగా పరిగణించారు. జనరల్ అభ్యర్థులకు పరీక్ష ఫీజు రూ.400, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులకు రూ.300 చెల్లించాల్సి ఉంటుంది. కెమిస్ట్ పోస్టులకు ఎమ్మెస్సీ కెమిస్ట్రీ లేదా ఎమ్మెస్సీ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై ఉండాలి. రాష్ట్రంలోని ప్రస్తుత విద్యుత్తు కేంద్రాలతోపాటు కొత్తగా నిర్మిస్తున్న యాదాద్రి, భద్రాద్రి విద్యుత్తు కేంద్రాల అవసరాల నిమిత్తం ఈ పోస్టులను భర్తీ చేయనున్నట్టు జెన్‌కో తెలిపింది. ఎంపికైన ఉద్యోగులు తప్పనిసరిగా విద్యుదుత్పత్తి కేంద్రాల్లోనే పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నది.

## సాగర్ ఎడమకాల్వకు నేటి నుంచి నీటి విడుదల

**అధికారులతో సమీక్షలో సీఎం కేసీఆర్ నిర్ణయం**

**ఆయకట్టు కింది పంటలు దెబ్బ తినకుండా చర్యలు**

హైదరాబాద్, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ): కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా నీటిని శుక్రవారం నుంచి నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద ఉన్న వరి పొలాలకు విడుదల చేయాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. నల్లగొండ, ఖమ్మం జిల్లాల పరిధిలో నాగార్జునసాగర్ ఆయకట్టు కింద సరైన వర్షాలు లేకపోవడం వల్ల, వేసిన వరి పంట దెబ్బతినే ప్రమాదం ఏర్పడిందని ఆ ప్రాంతాల రైతాంగం, శాసనసభ్యులు, మంత్రులు ముఖ్యమంత్రికి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో గురువారం సీఎం కేసీఆర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ వాటా కింద కృష్ణా జలాల్లో మన వాటా నీటిని శుక్రవారం నుంచి నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద ఉన్న వరి పొలాలకు విడుదల చేయాలని నిర్ణయించారు. మరో 20 రోజుల తర్వాత మరో తడి కోసం నీటిని విడుదల చేయనున్నట్టు సీఎం తెలిపారు. వానలు లేక సాగర్ రిజర్వాయర్‌లో ఆశించిన మేరకు నీటి నిల్వలు లేని కారణంగా, సాగునీటిని ఒడుపుగా, పొదుపుగా వాడుకొని వరి పంటను కాపాడుకోవాలని ముఖ్యమంత్రి రైతాంగానికి పిలుపునిచ్చారు. సాగర్ ఎడమ కాలువ నీళ్లు విడుదల చేస్తున్న నేపథ్యంలో.. ఆయా జిల్లాల మంత్రులు, శాసనసభ్యులు తమ నియోజకవర్గాలలో పర్యవేక్షిస్తూ, రైతుల చివరి పొలాలకు, చివరి ఆయకట్టు దాకా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

# పోలీస్ ఫ్యామిలీ

**ఒకే ఇంట్లో నలుగురు పోలీసులు**

- కానిస్టేబుల్ ఫలితాలతో పలు కుటుంబాల్లో ముందస్తు దసరా
- భార్యాభర్తలకు కానిస్టేబుల్ జాబ్.. మరో కుటుంబంలో ముగ్గురికి
- బయ్యారం మండలంలో ఇద్దరు కొడుకులతోపాటు కోడలికీ..



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం జమ్లాతండాలో కానిస్టేబుల్ జాబ్ కొట్టిన కోడలు, కూతురు, ఇద్దరు కొడుకులతో తల్లిదండ్రులు

సిర్గాపూర్/బయ్యారం/వర్ధన్నపేట/నర్సంపేట రూరల్/చెన్నారావుపేట/నిజాంపేట, అక్టోబర్ 5: రాష్ట్రంలో బుధవారం విడుదలైన కానిస్టేబుల్ ఫలితాలు కొన్ని కుటుంబాల్లో ముందే దసరా పండుగను తీసుకొచ్చాయి. రెండు కుటుంబాల్లో నలుగురికి, మరో రెండు కుటుంబాల్లో ముగ్గురికి కానిస్టేబుల్ ఉద్యోగాలు దక్కాయి. కొత్తగా వివాహమైన దంపతులు, అన్నదమ్ములు సైతం పోలీస్ కొలువులు సాధించారు. ఆయా కుటుంబాలు ఆనందోత్సాహాలతో సంబురాలు చేసుకొన్నాయి.

**రెండు కుటుంబాల్లో నలుగురు చొప్పన**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం జమ్లా తండా గ్రామానికి చెందిన మెగావత్ నెహ్రూనాయక్ మారోనిబాయి దంపతుల కుమారులు రమేశ్, సంతోష్, కూతురు రేణుక, కోడలు మలోత్ రోజా కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. సంతోష్, రోజా ఏఆర్ కానిస్టేబుల్‌గా, రమేశ్ టీఎస్‌పీఎస్, రేణుక సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం కోకల్‌దాస్‌తండాలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు › 3వ పేజీలో